మహాత్మాడి సహాయ సంస్థేను సంఘం, శ్రీ గురునానక్ మిషన్ ట్రస్టు లాంటి అనేక స్వచ్ఛంద సంస్థలు పునరావాస కార్యక్రమంలో నిమగ్నమయ్యాయి. ఈ కర్తవ్యాన్ని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయడానికి వీలుగా సవరణం అందజేస్తూ 1979 మార్చి మాసాంతం నాటికి 20 000 గృహాల నిర్మాణం పూర్తి చేయవలసిన గృహాలు 12 000 గృహాలు, పిమాదకర తుఫాను రక్షక గృహాల నిర్మాణానికి 101 ఎకరాలు రు. 2 కోటి విలువ ఇవ్వడానికి రెడ్‌క్రాస్ సంస్థ ముందుకు వచ్చింది. ఉప్పెన తుఫానుల తాకిడికి అతి తీవ్రంగా గురైన గ్రామాలలో 1000 గృహాలను నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టబడుతుందని రామకృష్ణ మిషన్‌వారు రంగంలో ప్రవేశించారు. ఆంధ్రప్రదేశ్ తుఫాన్ సహాయక సంస్థ వారు 107 గృహాల నిర్మాణం పథకాన్ని త్వరలో పూర్తి చేసి ప్రజలకు సమర్పించనున్నారు. ఆదేర్ సంస్థ ముఖ్యంగా బందరు తాలూకాలో 1500 గృహాల నిర్మాణం చేపట్టడానికి ముందుకువచ్చింది. గుజరాతీ, మార్వాడీ సహాయక సంస్థేను తాలూకాలలో 600 గృహాల నిర్మాణాన్ని చేపట్టింది. 1300 గృహాల నిర్మాణాన్ని చేపట్టింది. తాలూకాలలో 600 గృహాలను నిర్మిస్తున్నది.

గుంటల మోర గ్రామంలైన దివ్య జీవన సమాజం వారి దృష్టి ప్రసరించడం, స్వామి చిదానంద వారి ఆశీస్సులు లభించడం ఆ గ్రామం అభివృద్ధిపథంగా పయనించడమే. మొట్టమొదట సమాజిక తుఫాను రక్షక గృహం నిర్మాణం పని సమాప్తమవడంతో ప్రారంభమైంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తన పాత బస్సు బాడీలను సమర్థవంతంగా వినియోగించడానికి గాను గుంటమోర గ్రామంలో 280 గృహాలను నిర్మించి దానికి గృహ నిర్మాణ సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఎవ్వీ ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా ఈ బృహత్తర సమాజ కార్యక్రమాన్ని అకుంఠిత దీక్షతో అమలు జరుపుతున్న స్వచ్ఛంద సంస్థల సభ్యులను, కార్యకర్తలను నేను అభినందిస్తున్నాను. తుఫాను సంభవించిన ప్రాంతాలలో పరిస్థితులు ప్రమాదకరంగాఉన్న తొలిరోజులలో క్రమం కోల్పోక నిరంతర కృషి జరిపిన ప్రభుత్వ ఉద్యోగులకు, తదితరులకు కూడా నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. తుఫాను, ఉప్పెన బాధిత ప్రాంతాల వారి ఆశలను, ఆశయాలకు వాస్తవ రూపం ఇవ్వడంలో మన మంతా సమిష్టిగా కృషి చేద్దాం.

—శ్రీ యన్. జనార్దనరెడ్డి.
రెవిన్యూమంత్రి.

హరిజన నేతలకు వినతి

అయ్యా, ఈ మధ్య కొందరు హరిజన నాయకులు కొన్ని పిలుపులైన ప్రకటనలు చేస్తున్నారు. అదివరకు శ్రీమతి ఇందిరాగాంధిని అరెస్టు చేసినప్పుడు నిరాహార దీక్షలు, ప్రదర్శనలు, ఉద్యమాలు పాటిస్తామంటున్నారు. ఇవి చేయలేము అనుకోతాలు. అనంగతాలు. శ్రీమతి ఇందిరాగాంధి పై జరుగుతున్న కక్షసాధింపు లేక తీసికోవాక పోవడము అనేది చెప్పలేము రాజ్యాంగ రహితమైనది. న్యాయస్థానపు తీర్పు వైనది. ఈ విషయమును ఎదుర్కొన శ్రీమతి ఇందిరాగాంధి పై చర్య తీసికొనుటకు లేక తీసికొనక పోవుటకు దేశంలో ఉన్నత వ్యవస్థానమున్నది. అది అమె నిర్దోషిత్వాన్ని గాని, లేక దోషిత్వాన్నిగాని నిర్ధారణ చేసి తగిన చర్య తీసికొంటుంది. ఉన్నతమైన రాజ్యాంగము సమున్నతమైన వ్యవస్థానము ఉండగా శ్రీమతి ఇందిరాగాంధిని అరెస్టు చేస్తే మేము గల చేస్తామంటే అది గలే గాని రాజ్యాంగ బద్ధము కానేరదు. కాబోదు.

లేఖలు

ఇక దేశములో అన్యాయాల పట్ల జరుగుతున్న అత్యాచారాలు కోకొల్లలు. వారి ఈ అత్యాచారాలకు వ్యతిరేకముగా అమరణ నిరాహార దీక్షలు, సత్యాగ్రహాలు ఉద్యమాలు, ప్రదర్శనలు ఎవరు నిర్వహిస్తారు? శ్రీమతి ఇందిరాగాంధి విధ్వంసకారి అనే అత్యాచారాలకు వ్యతిరేకముగా సత్యాగ్రహాలు గాని, ప్రదర్శనలు గాని సాగిందా? ఈ బానుల దాస్య విమోచనకు అక్కడ డాక్టరు బి. ఆర్. అంబేద్కర్ లేస్తే ఎవరైనా, ఏడైనా చేశారా? నేటి ఇందిరా గాంధి అరెస్టుకు వ్యతిరేకముగా ప్రకటనలు చేస్తున్న ఈ నాయకత్వపు అన్యాయాలు పై కొనసాగుతున్న ఈ పశవిక చర్యలకు వ్యతిరేకముగా అమరణ నిరాహార దీక్షలుగాని, ఉద్యమాలు గాని లేక ప్రదర్శనలు గాని కొనసాగించుటకు ఎప్పుడైనా ప్రయత్నము చేశారా? నోరి గుంటలో చేయుక పోలే చేయుక పోయుటరు, ఇప్పుడైనా చేయుదానికి సిద్ధంగా ఉన్నారా? ఉంటే ముందు ఈ అన్యాయాల పై జరుగుతున్న దమన కాండకు వ్యతిరేకముగా ఉద్యమాలు, సత్యాగ్రహాలు నిర్వహించి అధికారి అంటి ల్యుక్‌లని చేరు పొందండి. అలే గాని రాజ్యాంగము, న్యాయస్థానము పరిక్షరించబడిన సమయాలలో జోక్యము కలుగ జేయుకోవడము అవివేకము. ఒక విషయం గుర్తుకు తెచ్చుకోండి. శ్రీమతిఇందిరా గాంధి ప్రధానిగా ఉండగా తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పైన సర్కారియా కమీషన్‌ను నియమించింది. వారి దాడికి వ్యతిరేకంగా ఎవరు ఉద్యమాలు నిరాహార దీక్షలు చేపట్టారు?

బి. మోహన్, ముప్పాళ్ళ.

బస్సుల సమస్యలు

అయ్యా, తణుకు, భీమవరం, తాడేపల్లిగూడెం, భీమవరం. పెన్నాడ సిటీ బస్సులు చాలా ఇబ్బందులు కలుగ చేయుచున్నది. లోడు పని ప్రజలకు బాధ కలుగ జేయుచున్నారు. ఎక్కు ప్రజలకు కూడా విజ్ఞానములేదు. కారణం టర్. టి. సి. బస్సులు అమలు చేయు రెండవది పని వైనలు ఎక్కువ చేయను. ప్రజా డ్రైవరుకు కోరి ప్రభుత్వము తగు శ్రద్ధ తీసుకొనవలని ప్రార్థనయింటి సూర్యనారాయణ, పెన్నాడ.

పనిచెయ్యదా?

అయ్యా, ఏలూరులో గం టైల్స్ ప్రైవింగ్ స్కూలుకు ముందు ఉంచబడిన పోస్ట్ బాక్సు సక్రమంగా పని చేస్తున్నట్లు లేదు.

ది. 1.4.78 నుండి 15.5.78 వరకూ, గాల్లు ప్రైవింగ్‌లో ఉన్నవారు; రాజమండ్రి, బళ్ళారి పోలీసు, విజయవాడ, ప్రకాశం, అనంతపురం మొదలైన చోటుకు ఉత్తరాలు వ్రాసి స్టంపింగ్ పోస్ట్ పనిని ఉత్తరాలు ఇందులోకూడా వాటి విలువకూడాలుంటు లంటలేదు.

అంధుల రక్షణవిలో, ఇంటి చక్కగా పనిచేసే పోస్ట్ బాక్స్ వేసుకోవాలి ఉంటటం మన అంధులు దక్షిణలకు సులభ చక్కని నిర్మాణం.

సక్రమంగా పనిచెయ్యని పోస్ట్ బాక్స్‌లను యిలా ఉంచకన్నా, కనీసం వాటిని తీలగించే చర్య అయినా అయితే అధికారులు తీసుకుంటే ఎంతో సంతోషం.

బుచ్చి నీరాజు, ఎస్.ఆర్. టి.యస్.సి., ఎస్.సి. రైల్వే సబ్ కంట్రోలు ఆఫీసు రాజమండ్రి.

దినఫలం

20-6-78 మంగళవారం

శక సం 1900 జ్యేష్ఠ మాసం 30

సౌరం సామాజిక వ్యవహారాల్లో సమస్యలు ఎదుర్కొంటారు. అందోళన కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు.

చంద్రమానం భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

మిథునం ఇరుగు పొరుగు ప్రజలు పొందవలసి వస్తుంది. డైరీ కార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం మీ ప్రయత్నాలు సరిగా స్తాయి. మిత్రుల సహకారం లభిస్తుంది. వివాహ కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం ఆర్థిక వ్యవహారాల్లో మెరుగు మాటాలు గమ్య ప్రయోజనాలు వాయిదా పడతాయి.

కన్య మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి.

తుల విద్యా వైజ్ఞానిక రంగాల్లో శుభవార్త లభిస్తుంది. రావలసిన డబ్బు అందగలదు.

వృశ్చికం వృత్తి లో అదాయం పెరుగుతుంది. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

ధనుస్సు కుటుంబ వ్యవహారాల్లో శుభ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు.

మకరం : మిత్రుల సహకారం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. విలువైన వస్తువులు కొంటారు.

కుంభం : ప్రయోజనం గల సంభాషణలను జరపగలరు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

మీనం : వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటారు. విరోధ కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్.

రాజధానిలో త్వరలో ఇరిగేషన్ ఇంజనీర్లశిక్షణ కాలేజీ ఏర్పాటు

రాజమండ్రి, జనవరి 19

హైదరాబాదులో నీటి పారుదల (ఇరిగేషన్) ఇంజనీర్ల శిక్షణ కళాశాల ఒకటి త్వరలో ప్రారంభించబడుతుందని భారీ నీటి పారుదల శాఖామంత్రి శ్రీ జి. వి. సుధాకరరావు తన రాత్రి తెలియజేశారు. రాజమహేంద్రవరంలో ఇంజనీర్ల సమావేశంలో అయన ప్రసంగించారు.

వివిధ పథకాలను విజయవంతంగా అమలు జరపడం ద్వారా ఎక్కువ భూమికి సారు నీటి సరఫరా కల్పించవలసిందిగా, ఇంజనీర్లను అయన కోరారు. ఈ శాఖ కార్యకలాపాలను మరింత చురుకుగా సాగిస్తూ పరిపాలనను వక్రీకరించి తీర్చిదిద్దాలని అన్నారు. సభకు గనుల శాఖామంత్రి శ్రీ ఎన్. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీవై. శ్రీ రామమూర్తి స్వాగతం చెప్పుతూ, గోదావరి డెల్టాను ఆధునికం చేయడానికి రు. 60 కోట్లు ఖర్చు కాగలదని, అలా చేస్తే డెల్టాలో సాగునీటి సరఫరా మరింత వసీర్ణంగల భూములకు కల్పించవచ్చునని అన్నారు.

ఇతర ప్రాజెక్టులలోగాను గోదావరి బరాజ్ ప్రాజెక్టుపద్ద పని చేసే వారికి ప్రాజెక్టు అలవెన్సు, వైద్య సహాయం మంజూరు చేయాలని శ్రీ పి. రామకృష్ణయ్య కోరారు.

మనసినిమాలు

ర్జధారి లేని పడవ

(రు. 10 బహుమతి పొందిన రచన)

ఏన సినిమాలలో, నదిమీద పడవ ఉన్నప్పుడు, హీరో, హీరోయిన్‌లు పడి పాటపాడుకొన్నప్పుడు పురికొన్ని సందర్భాలలో ఆ పడవనడిపేవాడు కనపడడేం?

పురిని శివకోటి, నక్షిపటిపల్లి — 533251.

భారత్‌కుమార్'గా బిహారి

చెంబుపూరు, జనవరి 19

తిరిగి విడుదల పోటీలో 'భారత్‌కుమార్' నాల్గవ కర్ణాటకకు చెందిన 19 సంవత్సరాల వ్యక్తి శ్రీ బిహారికి లభించింది. అయన పోటీలో దేశంలోని వ్యాయామశాలలు అందరి కంటే ప్రథమంగా వచ్చారు. అయన 'సిల్వర్ ట్రాఫీ' పొందారు.

అటాల్ క్లాస్‌లో కూడా శ్రీ బిహారికి వ్యక్తిగతంగా లభించింది.

ఈ క్రింది 'విశాఖపురి సమస్యలు' పంపిన వారందరికి ఒక వెల రోజులపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. సహకార్యాన్ని పట్టి విజయవాడ — హైదరాబాదు ఏడువేలలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డుల పంపిన సజ్జనులకు ప్రచురించగలము.

ఎల్జాల్ సమస్య

పూరి కొత్తాయిలలో సరిగా నీరు రాకపోవటం లేదు.

సి. చెన్నారెడ్డి, ఎల్జాల, మిడ్జిలి పబ్లిక్ ఆఫీసు, (మ. మ.)

కొమ్మలపూడి కొరత

మా పురి పంచాయితీ ఆఫీసుకి వార్తా పత్రికలు రావటం లేదు.

డి. శిరీష, డి. రమణ రెడ్డి కుమార్తె, కొమ్మలపూడి, ఎలూరు మండలం (నల్లూరు)

తిప్పలదొడ్డి సమస్య

మా గ్రామానికి మట్టి 3 కి. మీ. దాకా రోడ్డు సౌకర్యం లేదు.

హాటల్ అంతనయు, తండ్రి కాకర్ రాయన్న, తిప్పలదొడ్డి, మాడి పోస్టు, అదోని తాలూకా, (కర్నూలు)

అయోధ్యా కాండ

యామిజాల పద్మనాభస్వామి

104 వ సర్గ

ఏవం బ్రువాణ మనుజాధిపతిం రాజా
విభాగం లోక సన్నిధౌ
వ్యాదిశ్యచ మహాతేజా
దిదం వచనమబ్రవీత్ 24

ఇలాగ ప్రజల ముందు మహారాజు విభాగము చేశాడు. సత్యపాలకుడై అయిన ఇలాగు అజ్ఞాపించి దివంగతుడయాడు.

సన్న ప్రమాణం ధర్మజ్ఞా
రాజ లోక గురుస్తవ
పితాదత్తం యథా భాగం
ఉపభోక్తుం త్వ మర్హసి 25

చతుర్దశ సమా స్సౌమ్య!
దండకారణ్య మాశ్రితః
ఉపభోక్ష్యామి యద్దత్తం
భాగం పిత్రా మహాత్మనా 26

నీకూ నాకూ ధర్మజ్ఞుడూ, ధర్మశాస్త్ర అయిన తండ్రి పరమ ప్రమాణం. అయిన మాటలో అక్షరమైనా మనం అలక్ష్యం చెయ్యకూడదు. ఆ మహానీయుని మాట ప్రకారం రాజ్యం అనుభవిస్తూ నువ్వు అయోధ్యలో ఉండవలసింది. తాజా పేపులో నేను దండకారణ్యములో పధ్నాలుగు సంవత్సరాలు గడపవలసింది. .

యదభిషిక్తాం
నరలోక సత్కృతః
పితా మహాత్మా
విబుధాధి పోదనః
తదేవ సన్యో
వరమాత్మనో నిధనం
న సర్వ లోకేశ్వర
భావ మన్వభూత్ 27

అమ్మయ్యా! నా నిర్ణయం విను. సర్వజనుల మాననీయులైన మన నాయన సత్యసంధుడు, బ్రహ్మంతవాడు. అయిన చెప్పినది నాకు సర్వత్మనా పాటించదగినది హితకరమైనది. దానికన్నా సర్వలోకాధిపత్యం వచ్చినా నాకు వద్దు.

ఇది 104 వ సర్గ
(సశేషం)

పెం. కు. తరగతుల సంక్షేమ పరిశీలక బృందం రాక

హైదరాబాదు, జనవరి 19:

షెడ్యూల్డు కులాలు, తెగలకు సంబంధించిన పార్లమెంటరీ కమిటీ పరిశీలకబృందం సభ్యులు మంగళవారం ఇక్కడకు వచ్చారు. వీరు భారత ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ వారి అతిథి గృహంలో బస చేస్తున్నారు. ఈ సంఘం జనీ.నర్సు శ్రీ పుల్లా పాలాయణ, శ్రీ బి. సి. కాంతీ.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలోని షెడ్యూల్డు కులాలు, తెగలకు వారి అర్థిక సంబంధిక పరిస్థితులను ఈ బృందం వారు పరిశీలిస్తున్నారు.

పనివేళలు: ముఖ్యమంత్రి సూచనపై విమర్శ

హైదరాబాదు, జనవరి 19

ప్రభుత్వ కార్యాలయాల పనివేళలు ఉదయం 7.30 నుండి సాయంత్రం 1.30 వరకు మార్చడానికి సంబంధించి ముఖ్యమంత్రి భాగ్యనగరంలో రాష్ట్ర ఎన్.జి.ఓ. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. రామమూర్తి విలేకరులకు ప్రకటన చేస్తూ విమర్శించారు.

ప్రభుత్వోద్యోగుల శ్రేయస్సుకు సంబంధించి ముఖ్యమంత్రికి సొంత అభిప్రాయాలు ఉండవచ్చు. కాని ప్రస్తుతంలోని యాజమాన్యాన్ని సిద్ధించి బతకడానికి కావలసిన జీతం, ఉండటానికి ఇల్లు, తగినంత విశ్రాంతి, దానికి కావలసిన సౌకర్యాలు ఉండాలని ఎక్కువగా అంగీకరించాం. అంతేకాని పనివేళ మార్చడంవల్ల ఉద్యోగస్తుల శక్తిసామర్థ్యాలు అభివృద్ధి కావు.

అసలు జీతభత్యాలకు చాలీచాలని జీతాలు, అందులోను ఇతర సౌకర్యాలు అసలేమీలేక్క.

పనివేళలలో మార్పువలన అట్లాఉంచి ప్రస్తుతం 10.30 గం. ల కయినా బస్సులు నిండుగా ఉండి సిబ్బంది చేరుకోలేక పోతున్నారు. గా 7.30 గం. లకు పనివేళ మార్చితే అసలే చెప్పనక్కరలేదు.

కాబట్టి అన్ని విషయాలు ఆలోచించి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంటే మంచిదని ఆ ప్రకటనలో ఉంది.

కౌన్సిల్ ద్వైవార్షిక ఎన్నికల్లో 11 స్థానాలకు 16 మంది పోటీ

హైదరాబాదు, జనవరి 19

శాసనసభ్యులు శాసన మండలికి జరగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో నామినేషన్ల సమర్పణకు గడువు రేపటితో 16 మంది అభ్యర్థుల పోటీలో నిలిచారు.

మొత్తం 16 మందిలో 6 గురు మంత్రులతో సహా 8 మంది ఇందిరా కాంగ్రెస్‌వారు, ఇద్దరు జనతా, ఒకరు సి.పి.ఎం. అభ్యర్థులున్నారు. మిగతా 5 గురిలో ఒకరు స్వతంత్ర కాంగ్రెస్ సభ్యులు కూడా ఉన్నారు. పోగా మిగతా నలుగురు ఇండిపెండెంట్లు.

పోలింగ్ జరగనున్న 20 న జరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థుల వివరం ఇందిరా కాంగ్రెస్ తరఫున శ్రీయుతులు జి. వి. సుధాకరరావు, టి. వెంకట రమారెడ్డి, ఎస్. జనార్దనరెడ్డి, పి. ఎ. చౌదరి, ఎల్. ఎం. పటేల్, టి. వెంకటస్వామి, కె. సత్యనారాయణరావు, శ్రీమతి పి. పి. సంతోషం.

జనతా శ్రీ బంగారు లక్ష్మణ్, శ్రీమతి బస్సుదిన్ నాయక్, సి.పి.ఎం. అభ్యర్థిగా శ్రీ మెహబూబ్ పాషుసంతరావు పోటీ చేస్తున్నారు.

శ్రీయుతులు ఎ. చంగారెడ్డి, వెంకటరమణ విఠపేల, టి. పంచజన్యం, కె. లక్ష్మీనారాయణ యాదవ్, బద్రి ముత్యాలు, స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు.

యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, జనవరి 19 రాష్ట్ర శాసన మండలి ద్వైవార్షిక ఎన్నికల్లో జరిగే పోటీ చేయడానికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కె. లక్ష్మీ నారాయణ యాదవ్‌ను ఎ. ఐ. సి. సి. అనుమతితో ఎంపిక చేసినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సంజీవ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎవరూ అభ్యర్థిగా పోటీ చేయడం లేదని, మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చేసిన ప్రకటనను శ్రీ సంజీవ రెడ్డి ఖండించారు.

భారత జాతీయ కాంగ్రెస్ అధికార అభ్యర్థి అయిన శ్రీ యాదవ్‌కు కాంగ్రెస్ శాసన సభ్యులు బందరు నివ్వాలని శ్రీ సంజీవ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

శాసన మండలి ఉపఎన్నికలో శ్రీమతి పుల్లారెడ్డి ఎన్నిక

హైదరాబాదు, జనవరి 19

రాష్ట్ర శాసన మండలిలో జరిగిన ఉపఎన్నికలో శ్రీమతి బి. సరోజిని పుల్లారెడ్డి పోటీ లేకుండా ఎన్నికయ్యారు.

శాసనమండలి అధ్యక్షుడుగా పని చేస్తున్న శ్రీ నీర్తి వెంకట సుబ్బయ్య మరణంతో ఖాళీ ఏర్పడింది. ఈ ఖాళీకి శ్రీమతి పుల్లారెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణకు అవధి లోజు. ఈ గడువు ఈ పాయంత్రం ముగియగానే ఆమె ఎన్నికైనట్లు ప్రకటించారు.

విద్యావంతుల నిరుద్యోగ సంక్షేమ సంఘం ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 19

రాష్ట్రంలోని విద్యావంతులైన నిరుద్యోగులు ఇటీవల నగరంలో సమావేశమై ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ సంక్షేమ సంఘం పేరిట ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమైనదనీ, దీన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎలా కృషి చేయకపోతే ఆందోళన చేపట్టవలసి వస్తుందనీ సమావేశం అభిప్రాయపడింది. సమస్య పరిష్కారంలో వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వాలను సమావేశం నిందించింది.

సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా శ్రీ రఘుపతి, ఉపాధ్యక్షుడిగా శ్రీ పి. పోతన్న, కార్యదర్శిగా శ్రీ ఎ. అశోక్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా శ్రీ వి. వ్యాసకుమార్, కోశాధికారిగా శ్రీ అర్. జి. కుమార్ కడూరు. వివిధ జిల్లాల ప్రతినిధులు 11 మంది సభ్యులు గల కార్యవర్గం కు ఏర్పాటయింది.

దేవాలయ భూముల అమ్మకంలో చిన్న రైతుల ప్రయోజనాల రక్షణకు విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 19

తమభూములలోచేర్చి దేవాలయ భూములు 5 ఎకరాలు మాగాణి, లేక 15 ఎకరాల మెట్ట పొగుచేసి నవుకారు రైతులేలభూముల పొందవలసిన వారని ప్రకటించాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావు ఒక ప్రకటనలో కోరారు.

దేవాలయాలు, సత్రాలు, దేవదాయ భూములను సాగుచేసే నవుకారు రైతులను ఏ కారణంగానూ ఆ భూములనుంచి తొలగించకుండా రక్షించాలని ప్రభుత్వానికి అయన విజ్ఞప్తి చేశారు. కోర్టుల వివాదంలోని కేసులు, కోర్టు తీర్పుల ప్రకారం అమలు జరగకుండా వున్నవి తీర్చివేయాలని అర్థించారు.

ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి దేవాలయ భూములను గీయదారులకుమార్కెట్ ధరకు విక్రయించాలని చేసిన ప్రకటనను మూడేండ్లు, శతబ్దాలుగా దేవాలయాల నిర్వహణకు ఈ భూముల ఆదాయాలే ఆధారమైనవి, నేటి కాలంలో అది అంతగా ప్రయోజనకరంగా లేనప్పుడు వారి భవిష్యత్తో తాము వికేపిస్తున్నామని శ్రీ కృష్ణారావు తమ ప్రకటనలో తెలియజేశారు.

దేవాలయాల, ధర్మదాయ, వక్ఫ్ భూముల కవులదారులు చాలాకాలంగా ఆ భూములను తమకు జీవనాధారం కల్పించాలని ఆందోళన చేస్తున్నామని సామాజిక ముఖ్యమంత్రి ఈ భూములు అమ్మేటప్పుడు సన్నకారు రైతుల ప్రయోజనాలకు భంగం లేకుండా చూస్తామని చెప్పారని ఆయనగుర్తు చేశారు.

చాలా సందర్భాలలో ఈ భూములు కొన్నవారు పేరున కౌలు చేస్తున్నారు. వీరు చాలా స్వంత చిన్న రైతులే సాగు చేస్తున్నారు. వీరి జీవితాలు తయారు చేయుంచాలని కాలంగా తమ సంఘం కోరుతూనే ఉంది అయిన అన్నారు. ఈ భూములు అమ్మేటప్పుడు ఈ చిన్న రైతుల ప్రయోజనాలు గుర్తుంచుకోవాలన్నారు.

"రెండు రెళ్ళు ఆరు" నాటక ప్రదర్శన

హైదరాబాదు, జనవరి 19

ప్రధాన వారికోత్సవమును రవీంద్ర భారతిలో ఆదివారం ఉదయం 10వ్వర గంటలకు జనతా అర్బన్ థియేటర్ ప్రధాన వారికోత్సవం అరోగ

భారత ప్రభుత్వము

నవజాతీయబహుమతి పోటీకి కొత్త విద్యాభ్యాసకుల వ్రాతప్రతులు

మామూలు విద్యాభ్యాసకులకై వ్రాతప్రతులకు 20 వ జాతీయ బహుమతులు ఇవ్వ వ్రాతప్రతికలదుండు జనవరి/ఫిబ్రవరి 1978 నందు ప్రకటించబడింది. వ్రాతలు దస్తూరమండి ఎంట్రీలు అందుకొను ఆఖరు తేది 31 మే 1978. ఆలస్యము ముగింపు తేదీ రెండు నెలలు పొడిగించుటకు నిర్ణయించబడింది. ఎంట్రీలు అందుకొను 31 జూలై 1978 వరకు అందుకొనబడును.

ఈ పోటీలందు అర్హులయిన బహుమతులు యివ్వబడును. ఇందు పదిలక్షలు బహుమతులు (ఒకటుంబ సంస్థపరం అంతకుపై) వ్రాయబడిన భాషలకు యివ్వబడును. వ్రాతప్రతుల అస్సామీస్, బెంగాలి, గుజరాతి, హిందీ, కన్నడ, కాశ్మీరీ, మరాఠి, మలయాళం, ఒరియా, పంజాబి, సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ యందు అంగీకరించబడును ఎక్కువమంది పాఠకులు గ్రామీణ ప్రాంతాలలో వున్నందువల్ల వారి స్థాయికి, అవసరానికి తగిన అంశములు, వాటివివరాలు పత్రికలు ఉంటాయి. ఈ పోటీలందు భారతీయులు మాత్రమే పాల్గొనుటకు అర్హులు.

దరఖాస్తు ఫారములకు అభ్యర్థనలు, ప్రవేశమునకు గల నిబంధనలు, మరియు పోటీకి సంబంధించిన యితర వివరములు యీ క్రింది వారికి వ్రాసి పొందవచ్చును.

సెక్షన్ ఆఫీసర్, (ఎన్. టి. ఎస్.—II)
పబ్లిక్ రిలేషన్స్ యిన్ఫర్మేషన్ 8 సెక్షన్ వెల్ఫేర్,
(డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్)
వార్—పిర్మలి ఎడ్యుకేషన్ డివిజన్,
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, శాస్త్రిభవన్, న్యూఢిల్లీ,
davp 78/131

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ మరియు పవర్ డిపార్టుమెంటు

స్పెషల్ సి.డి.ఆర్. సర్కిల్, విజయవాడ—2

టెండరు ప్రకటన నెం. 3రు5G1 తేది: 12.6.78

తాం దిగువ పేర్కొనబడిన పనులకు వాని తెదురుగా ఉదహరింపబడిన తరగతులకు చెందిన రిజిస్టర్డు కాంట్రాక్టర్ నుండియు మరియు కాంట్రాక్టు పనులుచేయు ఫారముల కొండియు సీలు చేయబడిన వేరు వేరు టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు, ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటు, స్పెషల్ సి.డి.ఆర్. సర్కిల్, విజయవాడ—2 వారిచే విజయవాడ సి.టి.ఆర్.ఐ. కాంపస్‌లో ఉన్న వారి కార్యాలయములో ది. 14.7.78 సాయంత్రం గం. 4.00 ల వరకు తీసుకొనబడును. మరియు అదేరోజున సాయంత్రం గం. 4.30 వి.లకు పైన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరువారిచే తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు	ధరావతు సొమ్ము	అగ్రిమెంటు ఫారం	పని పూర్తి చేయు కాల పరిమితి	కాంట్రాక్టరు యొక్క తరగతి	టెండరు ఫారంలో (అమ్మకపు పన్నుతో సహా) తిరిగి ఇవ్వబడునది
2		3	4	5	6	7
	కృష్ణా జిల్లా, దివి—కోన మరియూరులోని పరదమెరి యు కర కట్టలను అభివృద్ధి పరచుట.	రూ				రూ.
1.	మై. 49/0 నుండి 53/0 వరకు	25,100	యుకి యస్	4 నెలలు	రెండవ తరగతి & అంతైన	52.50
2.	మై. 53/0 నుండి మై. 54/2 వర్కు	19,600	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
3.	మై. 54/2 నుండి మై. 55/4 వర్కు	22,700	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
	దివి ఎడమ కర కట్ట:					
4.	మై. 23/4 నుండి మై. 24/7 వరకు	24,500	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
5.	మై. 24/7 నుండి మై. 26/5 వరకు	30,000	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
6.	మై. 26/5 నుండి మై. 28/2 వరకు	27,400	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
7.	మై. 28/2 నుండి మై. 29/5 + 330 వరకు.	28,700	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
	దివి కుడి వరద కట్ట					
8.	మై. 15/0 నుండి మై. 20/0 వరకు	29,800	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
9.	మై. 20/0 నుండి మై. 22/0 వరకు	33,400	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
10.	మై. 22/0 + 330 నుండి మై. 24/1 వరకు.	34,800	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
11.	మై. 24/1 నుండి మై. 25/6 వరకు	30,900	యుకి యస్	4 నెలలు	డిటో	52.50
12.	మై. 25/6 నుండి మై. 26/4 వరకు	18,400	యుకి యస్	4 నెలలు	డిటో	52.50

2. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు చివరి తేది 3.7.78.

3. టెండరు ఫారములు ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్ట్‌మెంట్, స్పెషల్ సి.డి.ఆర్. సర్కిల్, విజయవాడ—2, సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయములో ది 4.7.78 నుండి 10.7.78 తేది వరకు ఆఫీసు పనివేళలు దినములలో ఉదయము గం. 10.30 వి.ల నుండి సాయంత్రం గం. 5.00 ల వరకు అమ్మకమునకు లభించును.

4. అప్లికేషన్‌తోపాటు టెండరు షెడ్యూలు ధర మరియు సేల్సుటాక్సు జమ కట్టిన వేరు వేరు ట్రజరీ చలానాల జత పర్చవలయును. టెండరు షెడ్యూలు ధరపైన ఉదహరించిన 1 నుండి 7 అంశములకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సి.డి.ఆర్. డివిజన్ నంబరు 2. అనే పేరిట వారి ఖాతాకు, 8 నుండి 12 అంశములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సి.డి.ఆర్. డివిజన్ నంబరు 1 అనే పేరిట వారి ఖాతాకు జమకట్టవలయును. ప్రతి పనికి టెండరు షెడ్యూ ధర రూ. 50.00 లు, సేల్సుటాక్సు రూ. 2.50 పైసలు వేరు వేరు చలానాలల్లో "సి. డబ్ల్యు. డి. III అండర్ రెమిటెన్సెస్" మరియు "12 సేల్సు టాక్సు" క్రింద జమ కట్టవలయును. టెండరు ఫారముల పోస్టు ద్వారా పంపగోరువారు టెండరు ఫారముల ధరతో అదనముగా రు. 3.25 పైసలు ట్రజరీలో జమ కట్టవలయును. పోస్టు ద్వారా పంపబడిన టెండరు ఫారములు కోల్పోయినను, లేక ఆలస్యముగా అందినను సూపరింటెండింగు ఇంజనీరు వారు బాధ్యులు కారు.

5. సదరు సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణములు, తెలుపకయే ఏ ఒక్క టెండరునైనను, లేదా అన్ని టెండర్లనైనను తిరస్కరించుటకు లేదా సదరు పనిని అనేక టెండరుదార్లకు పంచి ఇచ్చుటకును అధికారము కల్గియున్నారు.

(సం) యస్. కె. యస్. పాప్సేవ్
సూపరింటెండింగ్ ఇంజనీరు,
స్పెషల్ సి.డి.ఆర్. సర్కిల్,
విజయవాడ—2

ఈ ఏడాది 1500 బస్సుల కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

ఆదోని, జూన్ 19 రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 1500 బస్సులను కొనుగోలు చేయటానికి నిర్ణయించినట్లు రవాణాశాఖ మంత్రి శ్రీ వెంగళరెడ్డి తెలిపారు. గ్రామాలకు బస్సు కల్పించడంలో రోడ్డు రవాణా సంస్థ విఫలమైతే, ప్రయివేటు బస్సులకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు.

అక్టోబరు 2 వ తేదీ నాటికి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించటానికి శీఘ్ర చర్యలు తైకొంటున్నప్పటికి రోడ్డు సరిగా లేనందువల్ల బస్సులు నడుపటానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన వివరించారు. బస్సు రవాణా సౌకర్యాలు లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ఆర్.టి.సి. కి పార్యంకాని విభాగాలను విద్యావంతులైన నిరుద్యోగులకు మాజీ బస్ ఆపరేటర్లకు వర్క్‌షాప్లు యివ్వటానికి యోచిస్తున్నట్లు శ్రీ వెంగళరెడ్డి చెప్పారు.

ముఖ్యమైన గ్రామాలలో, ప్రతి పట్టణంలో అన్ని వాహనాలతో బస్ స్టాండ్సు, డిపోలు, షెల్టర్లను నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. వాహనాల బస్సుల తనిఖీ కార్యాలయాలలో చేరించే సదుపాయాలు కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్కూటర్, మోటార్ సైకిళ్ యజమానులు ప్రతిసారి పన్ను చెల్లించే అవసరం లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలోనే పన్నుగా కొంత సొమ్ము ఏమాలు చేస్తే బాగుంటుందన్న విషయం గురించి ఆలోచిస్తున్నామని శ్రీ వెంగళరెడ్డి చెప్పారు. రాష్ట్రంలోని పొగాకు విలలు గురించి ప్రశ్నించగా పొగాకు అమ్మకం గురించి సంప్రదింపులు జరపటానికి మంత్రి శ్రీ కె. బి. నరసన్న ఢిల్లీ వెళ్లారని తెలిపారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థచే నాటు పొగాకు కొనుగోలు

న్యూఢిల్లీ, జూన్ 19: రాయలసీమ రవి అయన చెప్పారు.

ప్రాంతంలోని కర్నూలు, అదిలాబాద్ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ (ఎస్.టి.సి.) బీడీ (నాటు) కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖామంత్రి శ్రీ కె. బి. నరసన్న ఇక్కడ చెప్పారు. శ్రీ నరసన్న ఆదివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, గిరాకి లేక పోవడం, ధరలు పడిపోవడంవలన ఉత్పత్తిదారులవద్ద బీడీ పొగాకు నిల్వలు పేరుకుపోయాయన్నారు. కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మోహన్ ధారియాను కలుసుకొన్నామని, 10 వేల క్వింటాళ్ళ పొగాకును కొనుగోలు చేసేందుకుగాను ఎస్.టి.సి.కి నిధులుమంజూరు చేయాలని కోరినట్లు ఆయన చెప్పారు.

కర్నూలు ప్రాంతంలో పొగాకును కొనుగోలు చేసేందుకుగాను జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య (ఎన్. ఎ. ఎఫ్. ఇ. డి.) మార్కెట్‌లోకి ప్రవేశించగలదని శ్రీ ధారియా తమకు హామీ ఇచ్చారు.

శ్రీ నరసన్న ఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ, పొగాకు సాగుకు అవకాశాలను పరిశీలించాలని శ్రీధారియా, శ్రీవరసన్న నిర్ణయించారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదవండి

విశాఖపట్నం పోర్టు ట్రస్ట్
ఇంజనీరింగ్ శాఖ

టెండరు నోటీసు

"ఇండస్ట్రియల్ ఏరియాలో ఒక్కరావు మరియు దక్షిణపు రోడ్డును కలిపే రోడ్డుకు రీ సర్ఫేసింగ్ చేయు పనికి (అంచనా విలువ రు. 20811—00) అనుభవం గల కాంట్రాక్టర్లనుండి నిర్ణీత ఫారములలో పిలువబడిన టెండర్లను 6—7—1978 సా. 3.00 గంటలవరకు స్వీకరించెదరు. టెండర్లు అదేరోజు సా. 3.00 గంటల తర్వాత తెరువబడును. టెండర్లను ఆఫీసు పని వేళలలో 5—7—78 వ తేదీ వరకు మాత్రమే జారీ చేయబడును. పై తేదీ మరియు సమయమునకు తర్వాత అందిన టెండర్లు పరిశీలించబడవు. టెండర్లకు టెండరు డాక్యుమెంట్లు జారీ చేయుటకుగాను ఇటువంటి పనులలో వారికి గల పూర్వానుభవము సూచించు పత్రములు, ఇటీవలి పాన్సెన్సీ, సర్టిఫికేట్ ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, మరియు వరలు పైనబడ్డ సర్టిఫికేటు, మరియు ఫారమైనప్పుడు సెక్యూరిటీ డిపాజిట్లు చేయాలి.

టెండరు ఫారాల్ల జారీకి దరఖాస్తులు 3—7—78 వరకు మాత్రమే అంగీకరించెదరు. సదరు తేదీకి తర్వాత అందిన దరఖాస్తులు పరిశీలించబడవు.

అవకాశగల టెండర్లను రు. 50—00 (యాభై రూపాయలు మాత్రం) పైనాన్సియల్ అడ్వయిజరు అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు (అల్లోటమెంట్ నెం. 385) వారికి చెల్లించి, ఒరిజినల్ రసీదును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎం) విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి టెండరు ఫారముల పరఫరా నిమిత్తం దాఖలు చేయాలి. పోస్టల్ చార్జీలకు అదనంగా రు. 10 చెల్లించిన డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడును. కాని యిందుకు గాను పైనాన్సియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టువారికి రుసుము చెల్లించుటకు ముందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎం), వారి అనుమతి పొందవలసి యుంటుంది. ఆ విధంగా అనుమతి తీసుకొనని పక్షాన టెండరు డాక్యుమెంట్లు జారీచేయను, పోస్టల్ చార్జీలకు చెల్లించిన డబ్బు ఎట్టి పరిస్థితులలో తిరిగి యివ్వబడదు.

ప్రతి టెండరు ధరావతు మొత్తము ఏ రూపంగా పైనాన్సియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి చెల్లించి, రసీదు తీసుకొనవలెను. లేదా పైనాన్సియల్ అడ్వయిజరు అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారి పేర్న ఎడిబి షెడ్యూలు బ్యాంకుపై విశాఖపట్నం బ్రాంచిపై డిమాండు డ్రాఫ్టు తీసుకొనవలెను.

టెండరర్లు ధరావతును ఒక ప్రత్యేక మైన కవరులో వుంచి సదరు కవరును పిల్లర్ కవరుకు జతపర్చవలెను. ధరావతు గల కవరును మొదట తెరచెదరు. ధరావతు చెల్లించకుండ వచ్చిన టెండర్లు తిరస్కరించబడవు.

పై నిబంధనలను పాటించక ఏ పార్టీ కైనను ఎ కారణము చూపకుండా టెండరు ఫారము జారీ చేయకుండుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎం), విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారు హక్కుకలిగియుందురు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎం)

ఏజెన్సీల అలవెన్సు తగింపు రద్దు: ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 19:

ఎజెన్సీ ప్రాంతాలలో చెల్లించే అలవెన్సు తగ్గిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులవల్ల తక్కువ జీతాలుపొందే ఉద్యోగులు దెబ్బ తింటున్నట్లు తెలుపుతూ తెలంగాణా ఎస్.జి.వో. ల కేంద్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. స్వామినాథం ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు.

ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులవల్ల మైదాన ప్రాంతాలలో పనిచేసే ఉద్యోగులకు అధికంగా లాభం కల్గుతుందని అయన పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో చెల్లించే అలవెన్సును సవరించటానికి గల కారణాలు అస్పష్టంగా ఉన్నాయని, అవి తక్కువ జీతాలు పొందే ఉద్యోగులకు న్యాయం చేకూర్చే విధంగా లేవని శ్రీ స్వామినాథన్ వినతిపత్రంలో సూచించారు.

తాత్కాలికఉద్యోగాలఖాయం: కాంగ్రెస్(ఐ)ఎంఎల్ఏల విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 19

గన్ పార్కు వద్ద జరిగిన సభలో మాట్లాడుతూ ప్రభుత్వం తాత్కాలిక ఉద్యోగస్థుల సందర్భ సరీసులు క్రమబద్ధీకరించడంలో ముఖ్యమంత్రి దా. చెన్నారెడ్డిని 5 గురు కాంగ్రెస్(ఐ) శాసన సభ్యులు విజ్ఞప్తి చేశారు.

సర్వశ్రీ సురేంద్రరావు, నర్సయ్య, బాల రెడ్డి, జి. మోహన్ రెడ్డి, కష్టయ్య ముఖ్యమంత్రిని కలుసుకుని పబ్లిక్ సర్వీసు కమీషన్ అభ్యర్థుల ఎంపిక మూలంగా తాత్కాలిక ఉద్యోగులను ఏ ఒక్కరినీ పని నుండి తీసి వేయరాదని నొక్కి వక్కాణించారు

ముఖ్యమంత్రి పద్ధతి పాటించి విరుద్ధంగా ప్రభుత్వం జారీ చేసిన జి. వో. ఉందని కూడా వారు నర్మగర్భంగా చెప్పారు. అంతా విన్న తరువాత ముఖ్యమంత్రి ఈ సమస్యను వెంటనే పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

డ్రైవింగ్

అంబాసిడర్ కారు, జీపు, డ్రైవింగ్ మరియు మెకానిజం నేర్పించి వెంటనే లైసెన్సు తీసి యివ్వబడును. వివరములకు: 1రూ. వంపబడును. A.P.T.T. College (Recognised) Aterdelpet, 6th line, Guntur-2

ప్రకటన

అకౌంటెంటు మరియు అసిస్టెంటు అకౌంటెంట్సు కావలెను.

పీఠం డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో కనీసం ర్ వం. లు అనుభవం గలిగిన వారినుండి దరకాస్తులు కోరబడుచున్నవి. అన్ని వివరములతో దరకాస్తులు 30.6.78 తేదీలోగా బాక్సు నెం. 12001 C/O ఆంధ్ర పత్రిక, విజయవాడ- 3 కు పంపవలెను



నిరాశ్రయులకు నిండు జీవనం
గుల్లలమోదలో నవ శకోదయం



శివానందహాల్

చెలియలి కట్ట దాటని సాగరం
విలయ తాండవం చేసింది
పచ్చలు పండే దివిసీమను
వల్లకాడుగ మార్చేసింది
ఒక్కపూటలో జరిగిన జలప్రళయం
మిగిలించింది నిరాధారులనూ
నిట్టూర్పులనూ
ఈ చీకటి కలకాలం ఉండదు
ఈ శోకం ఎన్నాళ్ళో నిలవదు
మరో మహోదయం వస్తున్నది
దివి సీమకు కొత్త వెలుగు
తెస్తున్నది ఇదిగో ఈ వినూతన
భవనం ఆ ఉదయానికి
ఆశాకిరణం

డాక్టర్ యం. చెన్నారెడ్డి
ముఖ్యమంత్రి
శివానందహాల్‌ను నేడు
ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ యస్. జనార్దనరెడ్డి
రెవిన్యూ మంత్రి
అధ్యక్షత వహించెదరు.

వేలాది ప్రజలు మా కృష్ణా-వెంకటేశ్వర బాలాజి, తిరుమల మొదలైన గ్రూపులలో పోయిన గడువు తేదీల లోగా చేరుటలో విఫలురయ్యారు.

మీరు ఈ మహత్తర అవకాశాన్ని జారవిడువకండి. త్వరపడండి కొద్ది సభ్యత్వాలు మాత్రమే పూర్తి కావలసి యున్నవి.

త్వరలో మొదటి డ్రా హైదరాబాదులో ప్రకటించబడును.

పూర్తి పథకమునకు మీ మొత్తం పెట్టుబడి రు. 464 లు మాత్రమే. దీనిని 23 వెలలలో చెల్లించవచ్చును.

ఇంకను యెక్కువ వివరాలకు సంప్రదించండి/వ్రాయండి: మీ సమీపంలోని బ్రాంచి లేదా ఏజంటు లేదా

"గుజరాత్ సేవింగ్స్"

8-1-731, బ్యాంకు స్ట్రీట్, కోఠి, కాశీబజార్ పోలీస్ ఎదురుగా, హైదరాబాదు 500 001. టెలిఫోను: 57404. గాంధీనగర్, విజయలక్ష్మి రోడ్డు, విజయవాడ-3. టె. 72189. 46-22-5 మైసూర్ రోడ్డు, దొండపర్తి, విశాఖపట్నం-16. 3-8-31, మార్కెటు రోడ్డు క్లాక్‌టవర్ వద్ద, జగిత్యాల, కరీంనగర్ జిల్లా. మజీదారి క్లినిక్ మేడపైన, గాంధీరోడ్, విజయవాడ. 1-6-5, కాస్ట్ రోడ్డు, కరీంనగర్. బ్యాంకు రోడ్డు, వర్గల్. 13-3-27, షా బజార్, మహబూబ్‌నగర్. 23/11-40 వేరిగా భవనం, ఎబ్బూరు బజారు, గుంటూరు-3. 18/177, పైప్లా రోడ్డు, కర్నూలు. 7-34-151 కే.పి.పి. భవనము, మెయిన్ రోడ్డు, రాజమండ్రి-3. 31, ఎంబ్రలాక్ భవనము, 111 వరోటిదేవి రోడ్డు, కోరమండల్ ఎదురుగా, సికింద్రాబాదు. బస్సుస్టాండు దగ్గర, ఏ.టి. పిల్లల్. 11-266 పాపుకార్ పకీర్‌నవాజ్ స్ట్రీట్, కరీంనగర్.

37-1-338, బ్రంకు రోడ్డు, విశాఖపట్నం. రాజ భవనము, మువివాల్ బస్సుస్టాండు దగ్గర. 7-149 పవార్ రోడ్డు, అనంతపురం. 15 జె.పి. మువివాల్ భవనము, బ్రంకు రోడ్డు వెల్లూరు. 8-3-31 సుందర్ టాకీసు రోడ్డు, బస్సు-1. అత్రెయ విలాస్ మెయిన్ రోడ్డు, మచిలీపట్నం పి.టి. గణేష్ భవన్, హనుమకొండ చౌరస్తా, వరంగల్. కోసు రోడ్డు, రామకృష్ణ థియేటర్ ఎదురుగా, తెనాలి. 1-3-50 గంజి రోడ్డు, కామారెడ్డి. పి.ఆర్. రావు భవనము, మెయిన్ రోడ్డు, కాకినాడ. అర్బన్ బ్యాంకు రోడ్డు, కాకా దగ్గర, అనంతపురం. అర్హంపూర్-1. బాంకా హాల్ దగ్గర, వేమారెడ్డి భవనము, కాకిరి. నెం. 3 దర్గా బజార్, బెల్లంపల్లి. మువివాల్ భవనము, మెయిన్ రోడ్డు, ఆర్మూర్. పి.వి. యస్.నుమన్, శ్రీపురం పిరిలిపురం.

అప్పుబాంచీ టైమింగులు: సోమవారం నుంచి శనివారం వరకు ఉ. 9—30 ల నుంచి రాత్రి గం. 7—30 ల వరకు (45 నిమిషాల విరామంతో) ఆదివారం ఉ. 11—30 నుంచి సా. గం. 5—00 ల వరకు.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

కొత్తగూడెం

టెండరు నోటీసు

ఈ దిగువ పనులు చేయుటకు పి.డబ్ల్యు.డి. నందు నమోదైవున్నట్టి కాంట్రాక్టర్లు మర్యాదగా పేరుపొందియున్న సంస్థల నుండి సీలుచేసిన టెండర్లు ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి.

వరుస నెం.	పనిపేరు	సుమారు విలువ	ధరావతు సొమ్ము (అంచనా పని విలువలో 2 శాతం సొమ్ము)	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తికి గడువు
		రు.	రు.	రు.	
1.	పి. కె. నం. —2 ఇన్‌క్లూజన్ పుణుగూరు వద్ద కాంటీను నిర్మాణం.	130000	2600	20	నిర్ణయించినతేదీ లగాయతు 1 యేడాది
2.	పి. కె. నం. — 3 నన్‌క్లూజన్ పుణుదూరు, బస్సుమంజల్లు, పీపీ వద్ద కాంటీను నిర్మాణం.	130000	2600	20	—డిటో—

1. టెండర్లు తేది 7—7—78 (శుక్రవారం) నాడు సా. 3 గం. వరకు అందుకొనబడును. తరువాత అందుకొనబడిన టెండర్లు తిరస్కరింపబడును. టెండర్లు జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, సింగరేణికాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ (పి. ఒ.) భద్రాచలం రోడ్ రైల్వేస్టేషన్, బస్సుంబల్లి, పి. పి. నందు దాఖలు పర్చబడును.
2. టెండర్లు కొత్తగూడెంనందు తేది 8—7—1978 (శనివారం) సా. 2 గం. లకు తెరువబడును.
3. టెండరు ఫారముల ఖరీదు (అండ పి. పి. ఒ. (సి) నుండి పొందిన రసీదును దాఖలు పర్చి డిప్యూటీ చీఫ్‌ఇంజినీర్(సివిల్) ఎస్. సి. కో. లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్, పి. ఒ. వారి కార్యాలయమునుండి టెండరు ఫారముల పొందవచ్చును. టెండరు ఫారముల కొరకై దరఖాస్తులు అందుకొనుఆఖరు తేదీ: 3—7—78. టెండరు ఫారములు అన్ని పని రోజులలో తేది 4—7—78 నుండి 6—7—78 వరకు ఆఫీసు పనివేళలలో అనగా ఉ. 7.00 గం. నుండి సా. 3 గం. వరకు బారీచేయబడును.
4. ధరావత్తు సొమ్మును పి. పి. ఒ.(సి) కొత్తగూడెం కాలరీస్ పి. ఒ. వారి కార్యాలయమునందు లోఖముగా లేదా గవర్నమెంట్ సెక్యూరిటీలుగా (ఎస్. సి. కో. లిమిటెడ్. కొత్తగూడెం వారి పేర సరిగా ధృవీకరణబడి డిపాజిటుచేయవలెను. సదరు ధరావత్తు సొమ్ము రసీదు లేదా సెక్యూరిటీలు టెండరునకు జతపర్చి ఆ పత్రములను సీలుజేసిన కవరు పైభాగమున తెలియపర్చవలెను. లేనియెడల టెండరు చెల్లనేరదు. ధరావత్తు సొమ్ము క్రింద పెండింగు బిల్లుల నుండి సర్దుబాటు చేయవలసిందిగోరు అభ్యర్థనలు పరిశీలించబడవు. బ్యాంకు గ్యారంటీలు అంగీకరించబడవు.
5. కాంట్రాక్టు యొక్క సామాన్యపరతులలోగల 24 వ నిబంధనకై కాంట్రాక్టర్లు తమ స్పష్టమైన దృష్టిని వుంచవలెను. వారు సివిల్ పనిక నియమించి పని వారికి ఆయాసమయమునందు ప్రభుత్వమునే అమలులోవుండు చట్టబద్ధమైన జీతపు వేతనములు చెల్లించవలెను.
6. కాంట్రాక్టరు లేబర్ చట్టం 1970 రెగ్యులేషన్ అండ్ అబాలిషన్)మరియు కాంట్రాక్టు లేబర్(రెగ్యులేషన్ అండ్ అబాలిషన్) సెంట్రల్ రూల్సు 1971 క్రింది రిజిస్ట్రేషను పొందియుండవలెను.
7. టెండరుతోపాటు యీ క్రింది సమాచారం జతపరచవలెను:
   (ఎ) టెండరుదారు లిమిటెడ్ కంపెనీలు/పబ్లిక్ లేక ప్రైవేటు భాగస్వామ్యం సంస్థ అయినయెడల ఆ మేరకు భాగస్వామ్యంగల వారి పేర్లు తెలుపవలెను.
   (బి) బ్యాంకర్ల పేర్లు మరియు చిరునామా.
   (సి) ఆదాయం పన్ను శాశ్వత అకౌంటు నెంబరు.
8. ఏ కారణం తెలియజేయక ఏ టెండరునైనా పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేదా పెడైనా లేక అన్ని టెండర్లను తిరస్కరించు అధికారం ఈ క్రింది సంతకందారునికి అత్యు వేసికొని యున్నారు.
9. టెండరు షెడ్యూలు పరతులను చేయుటకుపూర్వం కాంట్రాక్టర్లు తమ పేరును ఎస్. సి. కో. లిమిటెడ్‌నందు రిజిస్టరు చేసుకొనవలెను.

కొత్తగూడెం, తేదీ: 6—6—1978. జనరల్ మేనేజర్

84/Advt/78-79

ప్రధాని మురార్జీతో కార్టర్ విందులు, వినోదాలు

వాషింగ్టన్, జూన్ 19 : అమెరికా అధ్యక్షులు కార్టర్ లిల్లి వితియన్ కార్టరు భారతదేశంలో కొన్నాళ్లపాటు ఢిల్లీలో ఉండని తెలిసిన వివరమే. అప్పుడు ఢిల్లీ వాలాలతో ఆమె మాట్లాడుతూ ఉండేది.

ప్రధాని మొరార్జీదేశాయ్ మొన్న వర్షాలనలో ఆమె కొడుకు కార్టర్‌తో మాట్లాడుతున్నప్పుడు అయన అన్న ప్రతిమాటకు కార్టర్ 'అవ్వా అవ్వా' అని అచ్చం ఢిల్లీ వాలాలా అంటూ వచ్చేరుట. ప్రధానితోపాటు వారంతా ఆశ్చర్యపడ్డారు.

ఒకనాడు లోఖా అయినతరవాత కార్టర్ సమ్మ ప్రదర్శనశాల నుండి 16వ శతాబ్దానికి చెందిన సంగీత వాయిద్యాన్ని తెప్పించి గొప్ప సంగీత విద్వాంసునిచేత దాన్ని వాయింపజేశారు.

ప్రధాని మొరార్జీ ఆ వంశీతాన్ని విని తమ హృదయాలు ఆనందంతో నిండిపోయాయని అన్నారు.

మాజీ అమెరికన్ రాయబారి చెస్టర్ బవుల్స్ అప్పుడప్పుడు. ఉన్నారని తెలియగానే వెంటనే 2 గంటలు కారు ప్రయాణంచేసి అయన్ని ప్రధాని మొరార్జీ చూచివచ్చారు.

అట్లాగే చైనా ప్రస్తావనవచ్చి కార్టర్‌తో ప్రధాని మొరార్జీ చెబుతూ భారతీయులు అతిథులకు ఇచ్చే మర్యాద, భారతీయ తాత్త్విక చింతన మొదలయిన ధర్మాల ప్రేరణమూలంగా దలైలామాకు భారతదేశం ఆతిథ్యం ఇస్తుందని అప్పటి చైనా ప్రధాని చౌఎన్‌లైతో చెప్పామని, అప్పుడు అయనకు కోపం వచ్చిందని అన్నారు.

వెంటనే 'చౌఎన్‌లైగారూ! మీకు కూడా ఏ ఇబ్బందియనిపిస్తే భారతదేశం రండి. తప్పక గొప్ప మర్యాదతో ఆతిథ్యం ఇస్తాం' అని అన్నామని కార్టర్‌కు చెప్పారు. దాంతో అయన నవ్వారు.

1982-83 నాటికి జననాల రేటు 3 శాతం తగ్గాలనిలక్ష్యం

న్యూఢిల్లీ, జూన్ 19:

దేశ లక్ష్యరాధ్యుద్ధికి కుటుంబనియంత్రణం ఎంత ప్రధానమైనదో మీరిస్తూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి ఇటీవలే ఒక లేఖ రాసినట్లు తెలియ వచ్చింది.

గత ప్రభుత్వం అనుసరించిన బలవంతపు పద్ధతులు ఈ కార్యక్రమానికి కొంతఇబ్బంది కలిగించగా, జనతా ప్రభుత్వం అదేమీ లేకుండానె ఏటా జననాల రేటును వెయ్యికి ఒకటి తగ్గించడానికి కట్టుబడి పని చేశారని అందులో ముఖ్యమంత్రులకు ప్రధాని వివరించినట్లు కూడా తెలిసింది. ఇప్పటికి, బలవంతపు పద్ధతులను విడనాడామంటే అంతకంటే అర్థవంతమైన పద్ధతుల్లో ఈ కార్యక్రమం అమలులో అనుసరించదలచామని గ్రహించదగునని పేర్కొన్నారు.

గత జూన్‌లో ప్రభుత్వం అవాదించిన జనాభా విధానంలో దీని ప్రధాన అంశాలు పేర్కొనబడ్డాయి. ఈ కార్యక్రమం అమలులో, ఇందుకు పెట్టుకున్న లక్ష్యసాధనలో నిధుల కొరత అడ్డు రాబోదని ప్రభుత్వం విశదం చేసింది. పర్యవసాన సంవత్సరంలో ఇందుకు రు. 112 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేశారు. గత సంవత్సరం ఇందుకైన ఖర్చు రు. 90 కోట్లు మాత్రమే.

గత అక్టోబరులో ప్రభుత్వం ప్రారంభించిన గ్రామీణ ఆరోగ్య పథకంద్వారా కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి ప్రోత్సాహం లభించగలదని ఆశించబడుతోంది. ఈ గ్రామీణ ఆరోగ్య పథకంపట్ల ప్రపంచ దేశాలు ఉత్సాహం ప్రదర్శించాయి కూడాను. ఈ యేడాది భారీ ఎత్తున ప్రారంభించనున్న సమాజ విద్య కార్యక్రమంలో కుటుంబ నియంత్రణాన్ని భాగంగా చేరుస్తారు.

1979 నాటికి జననాల రేటును వెయ్యికి 30 తగ్గాలని, 1984 నాటికి మరో 25 తగ్గాలవుది లక్ష్యంగా నిర్ణయించారు. ప్రణాళికా సంఘం ఇప్పుడు ఈ లక్ష్యాన్ని 1982—83 నాటికి వెయ్యికి 30 గా లక్ష్యించింది.

జె. పి. విమర్శపై వాఖ్యకు ప్రధాని తిరస్కృతి

న్యూఢిల్లీ, జూన్ 19 : జనతాప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో విఫలమయిందని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన ఆరోపణపై వ్యాఖ్యానించడానికి ప్రధాని శ్రీ మొరార్జీ తిరస్కరించారు.

"ఆయన ఉద్దేశ్యం ఆయన చెప్పారు. నేను తగాదాలోకి దిగదల్చుకోలేదు" అని శ్రీ మొరార్జీ శనివారం పత్రికా గోష్ఠిలో చెప్పారు.

వర్ధమానదేశాలలో వాటి అవసరాలుతీర్చేనూనెగింజలు

వాషింగ్టన్, జూన్ 19:

వర్ధమానదేశాలలో ఇంతవరకు జరిగిన అన్వేషణలవల్ల దొరుకుతుందనుకున్న దానికన్నా రెండు మూడింతలు చమురు లభ్యం కాగలదని, ఆ దేశాల అవసరాలకు అది సరిపోతుందని ప్రపంచ బాంకు నిపుణులు జరిపిన అధ్యయనంలో తేలింది.

వర్ధమాన దేశాలకు ఏటా సాంకేతిక సహాయం, బహుమతులుగా ఇవ్వాలంటే ప్రపంచ బాంకు ప్రకటించిన 50 కోట్ల డాలర్ల సహాయంలో శీఘ్రగతి అవసరాలలో 80 శాతం నూనె దిగుమతి చేసుకునే 50 దేశాలలో చమురు అన్వేషణ, తోడకాలకు సంబంధించిన బుణాలు కూడా ఉంటాయి.

ఇంతవరకు ఇందుకోసం ఒక్క భారత దేశానికి మాత్రమే ప్రపంచ బాంకు రు. 150 మిలియన్‌డాలర్లు బుణం మంజూరు చేసింది. అయితే అత్యాధునికమైన, బంగ్లాదేశ్, బొలీవియా, చాద్, కొలంబియా, ఈజిప్టు, ఫిజిస్టాన్, నిగేరియా, తాంజానియా, టునీషియా, టర్కీ, జైరీలకు ఇలాంటి బుణాలు మంజూరు చేయడంపై చర్చలు జరుగుతున్నాయి.

5 వారాలలో పాస్‌పోర్టులు మంజూరు

తిరువనంతపురం, జూన్ 19

పన్నెండు జిల్లాల నుంచి రోజు బస్సు సౌకర్యం అయిదు వారాలలో ఎవరికైనా పాస్‌పోర్టు లభించగలదని విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ మురళీధరన్ ఆదివారం ఇక్కడ అన్నారు.

విదేశాలలో ప్రజలు తెలుసుకోవలసిన పాలనా వారికి అందేలా కల్పించడం ప్రభుత్వం ఉద్దేశం కాదని, పెరిగిన ఇండో—అరబ్ బ్రదర్‌హుడ్ పాండేస్‌కు ప్రారంభోత్సవం చేస్తూ అయన చెప్పారు. అంటే విదేశాలకు వెళ్లిన భారతీయుల గౌరవ, మర్యాదలతో జీవించడం అవసరం అని అయన అన్నారు. ఇందుకోసం కనీసం కొన్ని పరిశీలనలు జరగాలని, అది మాత్రం తప్పనిసరి అన్నారు.

కనుక నిజంగా ఉద్యోగం కోసం విదేశాలు వెళ్లదలచేవారిని వేధించుదల్లని ప్రభుత్వం ఉత్తరువు చేసింది, ఇది పరిశీలనలో ఉందని అయన చెప్పారు.

పశ్చిమాసియాలో భారత్ సంబంధాలను ప్రస్తావించి, అది అలా పని చేస్తున్న పని భారతీయులే నిజమైన రాయబారులని పనిపికి పనిపికి మధ్య సంబంధాలు మెరుగయితే, దేశాల మధ్య సంబంధాలు కూడా వాటంతటవే మెరుగవుతాయన్నారు.

పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికాలలో 50 లక్షల మంది భారతీయులు ఇప్పుడు పని చేస్తున్నారని చెప్పారు. ఇరుగు పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలు పెంపొందించడంలో భారత్ చాలా వరకు నిజయం సాధించిందని అయన అన్నారు. నేపాల్, భూటాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంకలతో పని సంబంధాలు బాగా ఉన్నాయని చెప్పారు.

గత 12, 13 నెలలలో పశ్చిమాసియా, ఉత్తరాఫ్రికాలలో రు. 700 కోట్ల విలువగల పనులను భారత్ నిర్వహించిందని, మరో రు. 2500 కోట్ల విలువగల పనుల గురించి సంప్రతింపులు సాగుతున్నాయని అన్నారు.

హిందీ ప్రచార సభ తాత్కాలిక అధ్యక్షుడుగా సత్యనారాయణరావు

హైదరాబాదు, జూన్ 19:

పార్లమెంటు సభ్యుడు సత్యనారాయణరావు ప్రస్తుతం హిందీ ప్రచార సభ (హైదరాబాద్) తాత్కాలిక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. శ్రీ గవిలరావు ఎన్నికలో జరిగిన పొరపాటుతో అయన ఈ పదవిని నిర్వహిస్తున్నారు.

నేడే చూడండి!
రోజూ 3 ఆటలు: 2.30, 6.15, 9.30

సంగం (ఎంబర్‌కూల్డ్, హైదరాబాదు) అంజలి (సికిందరాబాద్) (రోజూ ఉ. 11 గం. ఆటలు రెగ్యులర్ షో రేట్లపై) దుర్గా కళామందిర్ (వరంగల్)
అడ్వాన్స్ బుకింగు: రోజూ ఉ. 11 గం. నుండి సా. 1 గంట వరకు & సా. 4 నుండి 6 గంటల వరకు కలదు.

జూన్ 23 విడుదల!

నేడే చూడండి నేడేచూడండి
రోజూ 3 ఆటలు 2.30. 6.15, 9.30
రీడీలో— 2.15, 6.15, 9.15
ప్లాజాలో— 3.00, 6.45 & 9.45

వెంకటేశ ప్లాజా రీగల్
హైదరాబాద్ సికింద్రాబాద్ కైరతాబాద్
శ్రీదేవి అలంకార్ (చిలకలగూడ) (వరంగల్)
సుందర్ (ఖమ్మం) వెంకటేశ్వర (కరీంనగర్)
అడ్వాన్స్ బుకింగ్:— రోజూ ఉ. 11 నుండి మ. 1 వరకు, సా. 4 గం. నుండి 6 గం. వరకు కలదు. —లోకేష్ థియేటర్ల రిలీజ

విజయవంతమయిన 12 వ సంయుక్త వారము!
రోజూ 3 ఆటలు సా. 2—30. సా. 6—15 & గం. 9—30



సుదర్శన్ 70 ఎం.ఎం. రాజేశ్వరి సప్నా
(ఎంబర్‌కూల్డ్— హైదరాబాద్) (సికిందరాబాద్) (వరంగల్)
అంబే (ఖమ్మం) వీరందాజ్ (కరీంనగర్) శకుంతల (మర్యాగూడ)
అడ్వాన్సు బుకింగ్: అన్ని థియేటర్లలోను రోజు ఉ. 11 నుండి మ. 1 గం. వరకు & సా. 4 గం. నుండి 6 గం. వరకు పై తరగతులకు కలదు.

మా డిపాజిట్ పథకాలలో మీ పొదుపు మొత్తాలను మదుపుపెడితే మీకు మంచి తోడున్నట్లే ఇక

నాకు స్టేట్ బ్యాంక్‌లో కరెంట్ ఎకౌంట్ ఉంది. అది రోజువారీ వ్యవహారాలకు ఎంతో అనువైనది.

నేను కేవలం రూ. 5/- లోన సేవింగ్స్ బ్యాంక్ కాతా నా పేర్న ప్రారంభించాను.

నేను రీ ఇన్వెస్ట్‌మెంట్ ప్రణాళిక ద్వారా నా డిపాజిట్లపై వడ్డీమీద వడ్డీగా అదనంగా ఆ వడ్డీపై వడ్డీకూడా అర్జిస్తాను.

నా 'బిల్లర్ డబ్బుల్ని' నేను జనతా డిపాజిట్ కాతాలో పొదుపు చేస్తున్నాను. ఇప్పటికి నేను దాదాపు పోగుచేసాను— సూ. 1005 పైగా!

నాకు మామాటు రికరింగ్ డిపాజిట్ కాతాలో పొదుపు చేసేందుకు ప్రతినెలా ఇంత డబ్బని ఇచ్చేస్తారు. నా డబ్బు పెరిగేందుకు ఇది బలే మార్గం!

స్టేట్ బ్యాంక్ మా క్లాస్ రూమ్‌కి వచ్చేసింది. మైనర్ల పేర్న కాతా ఒకటి తెరిచేందుకు మా అమ్మ నాకు డబ్బు ఇచ్చింది.

నాకు టర్మ్ డిపాజిట్ల ద్వారా స్వంతంగా ఆదాయం అందుతుంది.

మా వద్ద కుటుంబంలో ప్రతిఒక్కరి అవసరాలకు అనువైన డిపాజిట్ పథకాలు ఉన్నాయి. మీకు చక్కగా సరిపడే పథకాన్ని మీరు ఎన్నుకోండి. ఈ పథకాల గురించి మరిన్ని వివరాలు కావాలంటే 4800 కు పైగా గల మా ఆఫీసులలో ఎక్కడైనా సరే మమ్మల్ని సంప్రదించండి.

స్టేట్ బ్యాంక్

CHAITRA-SBI-341 TEL

Printed and Published for Nageswara Rao Editor Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Barkat Pagh, Hyderabad-29. Editor S. Radhakrishna. Phones : 36992, 35167

అధిక ప్రతిఫలమునకు మరియు ఎక్కువ ఆదాయమునకు, వాడండి.

ఫ్యాక్టకాంప్లెక్స్ 28:28



ఫాక్ట్ సంకీర్ణ ఎరువు 28:28, ప్రధాన పోషక పదార్థాలు నత్రజని, భాస్వరాలను, అత్యున్నత స్థాయిలో సరఫరా చేస్తుంది.
ఈ సంకీర్ణ ఎరువులోని నత్రజనిని మొక్కలు త్వరితంగా గ్రహించగలుగుతాయి.
ఈ సంకీర్ణ ఎరువులోని భాస్వరం. పూర్తిగా నీటిలో కరిగే రూపంలో నుండటంవల్ల దీని నష్టాన్ని అరికట్టవచ్చు.
తక్కువ ఖర్చుతో. ఎక్కువ లాభానికి ఫాక్ట్ 28:28, ఉత్తమమైన సంకీర్ణ ఎరువు.

పైర్లపై చల్లుటకు ఫాక్ట్ యూరియాను వాడండి.

ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, ట్రావన్కూర్ లిమిటెడ్,
భారత ప్రభుత్వపు అధికారములోనికి తీసికొనబడినది.
ఉద్యోగమండల్-683 501 కొచ్చిన్. ఏరియా ఆఫీసు : 11-5-460/2, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500 004.

అన్నివిధములైన పంటలకు, అన్నిరకములైన భూములకు ఫ్యాక్ట్ ఎరువులు.